కె.నరసింహా చారి, 9866471343
రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్,మార్కెట్ వ్యాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష దైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 06 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00

## ప్రజాసంక్షేమం

# లక్ష్యంగా నిర్ణయాలు

**- ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు**
**- సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఏప్రిల్21 : తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం

2లో

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**- 8 మంది మావోలు మృతి**



జార్ఖండ్, ఏప్రిల్ 21:జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చని పోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్ల

2లో

## పోప్ ఫ్రాన్సిస్

# కన్నుమూత



వాటికన్ సిటీ,ఏప్రిల్ 21:: పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. ఈరోజు( సోమవారం) ఉదయం ఏడున్నరకు చనిపోయినట్లు వాటికన్ వర్గాలు ప్రకటించాయి. దీనిపై వీడియో ప్రకటనను వాటికన్ విడుదల చేసింది. వాటికన్ కామెర్లెంగో కార్డినల్ కెవిన్ ఫెర్రెల్ ఈ విషాద వార్తను ప్రకటించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న పోప్ ఫ్రాన్సిస్.. వాటికన్

2లో



## తెలంగాణ, జపాన్‌ల స్నేహబంధాన్ని

# దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందాం

**- ప్రపంచ దేశాలకు ఎగుమతికి తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి**
**- "ఒసాకా ఎక్స్ పో"లో జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 21 : తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుని, కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేశారు. సోమవారం జపాన్ దేశంలోని ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి మీ ఉత్పత్తులు తయారు చేయండి, భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని, వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్

2లో

# అంబేడ్కర్ అందరివాడు...

**- కొందరికే పరిమితం చేయడం తగదు**
**- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**

(ఆకాంక్ష న్యూస్)



కరీంనగర్, ఏప్రిల్ 21 : అంబేద్కర్ అందరి వాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్‌లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు.అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసింద న్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

# పసుపుబోర్డు తెచ్చిన ఘనత మాదే

**- బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం**
**- కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా**
**- ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది**
**- నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల**

(ఆకాంక్ష న్యూస్)



నిజామాబాద్, ఏప్రిల్ 21 : పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు.

2లో

# కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

**- ఉట్నూరు కేసు కొట్టివేత**

(ఆకాంక్ష న్యూస్)




హైదరాబాద్, ఏప్రిల్ 21 : మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

2లో



# అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటాం...

## - పంట నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపించాలి... ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) : అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరిని ఆదుకుంటామని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని బిజినపల్లి మండలం మంగనూరు గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అకాల వర్షంతో నష్టపోయిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. అలాగే మంగనూరు గ్రామ శివారులో అకాల వర్షంతో నేలకొరిగిన పంటలను ఆయన పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. దీంతో పాటు రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించాలని దళారుల మాటలను నమ్మి ఎవరు కూడా మోసపోవద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ను ఇచ్చి రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

# కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి

గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే కేటీఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు సోమవారం తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

# తెలంగాణ, జపాన్‌ల స్నేహబంధాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందాం



మొదటిపేజీ తరువాయి

సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్), రేడియల్ రోడ్లతో పాటు రీజనల్ రింగ్ రోడ్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్‌ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు. ఈ వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుని, వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది.

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చడానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# పసుపుబోర్డు తెచ్చిన ఘనత మాదే




మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా... అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీలతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు కునేలా పాలన అందిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదని బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడి దుర్మరణం

## - విధులకు వస్తు డివైడర్ ను ఢీకొట్టిన.. కారు అక్కడికక్కడే మృతి



నాగర్ కర్నూల్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు దుర్మరణం చెందారు.



వివరాల్లోకి వెళ్తే... హైదరాబాద్ మన్నెగూడ నుంచి తెలకపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విధి నిర్వహణలో భాగంగా పాపిశెట్టి శ్రీనివాసులు తన కారులో వస్తుండగా శ్రీశైలం జాతీయ రహదారిపై పెద్దాపూర్ గ్రామ సమీపంలో ప్రమాద వశాత్తు కల్వర్టును తన కారు కల్వర్టును ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రోజులాగే విధులకు హాజరవుతున్న క్రమంలో ప్రధానోపాధ్యాయుడు రోడ్డు ప్రమాదంలో మరణించడంపై తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. అయితే ఈ నెలాఖరులోనే మృతి చెందిన శ్రీనివాసులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అందరిని కలచివేసింది. ఈ ఘటనపై నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు కల్వకుర్తి ఆసుపత్రికి చేరుకుని నివాళులు అర్పించారు. మృతునికి భార్య కూతురు ఉన్నారు. ఈ మేరకు వెల్దండ ఎస్ఐ కురుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

డించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్కాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

సిటీలో కన్ను మూశారు. ఉదయం 7:35 గంటలకు రోమ్‌లోని జెమెల్లి ఆసుపత్రిలో ఫ్రాన్సిస్ కన్నుమూశారు. 12 ఏళ్ల వయస్సు నుంచే నిన్న ఈస్టర్ వేడుకల్లో ఆయన పాల్గొనడం విశేషం. ఆయన 88 సంవత్సరాల వయస్సులో మరణించారు. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితమై పనిచేశారు. ఆయన జీవితం విలువలతో నిండి ఉందని, విశ్వాసం, ధైర్యం, సార్వత్రిక ప్రేమకు పోప్ ప్రతీక అని ఫెర్రెల్ తెలిపారు. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలో జన్మించిన పోప్ ఫ్రాన్సిస్.. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు.

**మార్పునకు మార్గదర్శకుడు..**

మార్చి 23న, పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య సమస్యల నుంచి కోలుకుని ఆసుపత్రి నుంచి పోప్ డిశ్చార్జ్ అయ్యారు. న్యూమోనియాతో ఐదు వారాల చికిత్స తరువాత ఆయన తిరిగి వాటికన్‌కు చేరుకున్నారు. వయస్సు, ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా ఆయన సేవ విషయంలో మాత్రం వెనుకడుగు వేయకుండా ముందుకు కొనసాగారని చెప్పవచ్చు. 2013లో పోప్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఫ్రాన్సిస్ చాలా విషయాల్లో తన ప్రత్యేకతను చూపించారు.

**వాటికన్ మార్పునకు కృషి :**వాటికన్ ఆర్థిక వ్యవస్థ, పాలనను సంస్కరించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. మతపరమైన సంప్రదాయాలు, సమాజానికి ఉపయోగపడే అనేక విషయాలను అనుసరించారు. వలసదారులు, పేదలు, ఖైదీలు, అణగారినవారు అందరికీ చోటు ఇవ్వాలనే తపనతో ఆయన ముందుకు సాగారు. పర్యావరణ పరిరక్షణ, అణు ఆయుధాలపై వ్యతిరేకత, శాంతియుత జీవన విధానంపై ఆయన చేసిన ప్రచారం అనేక మందికి మార్గదర్శనం అయ్యింది. దీంతోపాటు చర్చిలలో మహిళలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు పోప్.

# తెలంగాణ గొంతుకకాదు - గొంతు కోసిన పార్టీ బిఆర్ఎస్

## - 25 ఏల్లుకాని పార్టీ రజతోత్సవం ఎలా చేస్తుంది

## - బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల

రంగారెడ్డి,ఏప్రిల్21(ఆకాంక్ష న్యూస్):తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్ అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అర్జెరట్‌గా సీఎం ఎందుకు అవ్వాలో కేటీఆర్ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ వద్దనే కదా ప్రజలు ఇంటికి పంపిందని, ప్రభుత్వం మీద విష ప్రచారం ఎందుకు? అని ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన రైతు సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తుపాకీ రాముడు, అగ్గిపెట్టె- హరీష్, లిక్కర్ కవిత తప్పితే.. పార్టీ పెట్టినప్పుడు ఉన్నోళ్లు ఇప్పుడు ఎవరు ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకే రాని కేసీఆర్‌ను మరలా సీఎం చేయాలా?, పదేళ్లు అధికారంలో ఉండి సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేదు అని ఎంపీ చామల ప్రశ్నించారు. రజతోత్సవం ఏ పార్టీదో కేటీఆర్ చెప్పాలి. టీఆర్ఎస్ పార్టీనే లేదు, బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు కాలేదు. కేసీఆర్ అర్జెరట్‌గా సీఎం ఎందుకు అవ్వాలో కేటీఆర్ చెప్పాలి. అర్జెరట్‌గా వచ్చి ఏం చేస్తాడు.. పదేళ్లు 7 వేల కోట్లు- అప్పులు చేశారు. మీరు వద్దనే కదా ప్రజలు ఇంటికి పంపింది, ప్రభుత్వం మీద విష ప్రచారం ఎందుకని మండిపడ్డారు. తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్. తుపాకీ రాముడు, అగ్గిపెట్టె- హరీష్, లిక్కర్ కవిత తప్పితే.. పార్టీ పెట్టినప్పుడు ఉన్నోళ్లు ఇప్పుడు ఎవరు ఉన్నారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి.. కోట్లు- ఖర్చు చేస్తున్నారు బీఆర్ఎస్ వాళ్లు, బీఆర్ఎస్ వాళ్ల డబ్బులు ఇంటింటికి రావాలి, ప్రజలు వసూలు చేయండి' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. దళితున్ని సీఎం చేస్తా అని మోసం చేసినందుకు కేసీఆర్ సీఎం అవ్వలా?, మూడు ఎకరాలు ఇస్తా అని మోసం చేసినందుకు సీఎంను చేయాలా?, కాళేశ్వరం పేరుతో దోచుకున్నదుకా?, ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకే రాని కేసీఆర్‌ను మరలా సీఎం చేయాలా?. కేసీఆర్ మంచి అడ్మినిస్ట్రేటర్ అయితే తెలంగాణ అప్పుల పాలు ఎట్లా అయ్యేది. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బదనం చేయడం తప్పితే ఏముంది? మీరు చేసేది. కాళేశ్వరం పేరుతో దక్షిణ తెలంగాణని ఎందుకు పక్కన పెట్టారు. కేసీఆర్ బాపు కాదు. రజతోత్సవంలో ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ దోచుకున్నది అందరికీ తెలుసు. కేసీఆర్..రజతోత్సవంలో బీసీని అధ్యక్షుని చేస్తారని సమాచారం ఉంది. మేము ఆహ్వానిస్తున్నాం. కాంగ్రెస్ చేసిన కులగణన వల్ల బీఆర్ఎస్ పార్టీకి బీసీ అధ్యక్షుని ఆలోచన వచ్చిందని ఎంపీ చామల రైతు మహోత్సవం కార్యక్రమంలో చెప్పారు.

# అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

న్యూఢిల్లీ,ఏప్రిల్21 : భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు. యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్‌లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు- పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు- వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు- వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్టా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీ-వల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ ఈ నెల 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు.



# మంథని ఎమ్మార్వోను మర్యాద పూర్వకంగా కలిసిన పోతరవేని క్రాంతి

మంథని రూరల్, (ఆకాంక్ష )ఇటీవల మంథని నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో) గా బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి మరియు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ వారితో పాటు బీజేపీ నాయకులు నారమల్ల కృష్ణా గారు..

# అపోహాలు వీడండి.. నేత్రదానం చేయండి..!

## - ఘన్పూర్ గ్రామానికి ఐలయ్య కుటుంబం ఆదర్శం

## - నేత్రదాత కుటుంబానికి సదాశయ, లయన్స్ క్లబ్ అభినందన పత్రం



కరీంనగర్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపురం గ్రామానికి చెందిన నీలం ఐలయ్య ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతిచెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంకుకు, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలో సోమవారం నేత్రదాత ఐలయ్య సంస్మరణ సభను నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన ఐలయ్య పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని, పలువురికి స్ఫూర్తిగా నిలిచిన ఐలయ్య ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందడం బాధాకరమని, ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన విషాదంలో కూడా తల్లి రాధమ్మ, భార్య సుధారాణి, కూతురు శ్రీనిజ, శ్రీవిహాన్ స్పందించి మరో ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించడానికి, ఐలయ్య నేత్రాలను దానం చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు బొమ్మక రాజేష్ శైలజ, పిడుగు కృష్ణ మాట్లాడుతూ... నేత్రదానంపై అపోహాలు, అనుమానాలు వీడి ప్రతి ఒక్కరు మరణానంతరం నిద్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ సంయుక్తంగా అందించిన అభినందన పత్రాన్ని అతిథుల చేతుల మీదుగా నేత్రదాత కుటుంబానికి అందజేసి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాకారులు నేత్రదాత ఐలయ్య ను స్మరించుకుంటూ పాడిన పాటలు పలువురుని కంటతడి పెట్టించాయి. ఐలయ్య నేత్రాలను దానం చేసి గణపురం గ్రామానికి పూర్తిగా నిలిచారని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మాజీ కార్పొరేటర్లు బొమ్మక రాజేష్ శైలజ, పిడుగు కృష్ణ, బొమ్మక ప్రసాద్, నూనె సత్యం, బీజేపీ నాయకులు కోమల్ల మహేష్, సింగనవేణి రమేష్, మామిడి వీరేశం, ముద్దరవేన చందు, డబ్బేట శంకర్, కమలాకర్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం గురించి తెలియకుంటే తెలుసుకోండి

## - పిసిసి చీఫ్‌కు నిరంజన్ రెడ్డి హితవు

మహబూబ్‌నగర్,ఏప్రిల్21(ఆకాంక్ష న్యూస్): తెలంగాణ ప్రజలకు ఎవరో వచ్చి వ్యవసాయం నేర్పించలేదని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. భారత్‌లోని దక్కన్ పీఠభూమి ప్రజలు, అందులోనూ తెలంగాణ ప్రజలే అందరికంటే ముందు తమ నైపుణ్యంతో వ్యవసాయం అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలను నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిది రాజకీయ అపరిపక్వత ప్రదర్శించడమే అని తెలిపారు. తెలియకుంటే తెలుసుకోవాలని, ఇది తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అని పేర్కొన్నారు. కానీ తన అజ్ఞానాన్ని సమాజం మీద రుద్దడం సంస్కార హీనత అని చెప్పారు. దానికి విష్ణు కుండినులు, శాతవాహనులు, ప్రధానంగా కాకతీయ రెడ్డి రాజులు , అటు-పిమ్మట అసఫ్ జాహీ పాలకులు పునాదులు వేసిందని చెప్పారు. వెయ్యేళ్ల క్రితం ఈ తెలంగాణ నేల వరి పండిన ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచానికి వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ నేర్పించింది తెలంగాణ అని స్పష్టం చేశారు. ప్రపంచపు భారీ నీటి పారుదల తొలి ప్రాజెక్టు కట్టింది తెలంగాణలో నిజాం సాగర్‌లో ఉన్నామని అన్నారు. ఇక్కడ ఉన్న వనరులు చూసి బతకడానికి అనేక మంది వలస వచ్చారని.. వలసవచ్చి వారి పద్ధతుల్లో వ్యవసాయం చేసి ఉండవచ్చని అన్నారు. ఆ విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదని.. కానీ వలస వచ్చినవాళ్లు వ్యవసాయం నేర్పారు అన్న మాటలు మాట్లాడటం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అని విమర్శించారు.

# నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

## - 12 గంటలకు విడుదల చేయనున్న భట్టి



హైదరాబాద్,ఏప్రిల్21: తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ పక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.-గగ.గు. లేదా స!షషె.-గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ -టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు-.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియోజకవర్గ స్థాయిలో
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నాం





బాపట్ల, (ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 21 : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్క రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకు న్నామన్నారు. జిల్లాలో గిరిజన ప్రజలు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాలేని గిరిజన ప్రజలు, మహిళలు, విభిన్న ప్రతిభావంతుల కోసం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు. చీరాల నియోజక వర్గంలో భూములకు సంబంధించి ఇంటిని స్థలాలు, గృహ నిర్మాణాలు, పెన్షన్లు గురించి పోలీస్ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయని ఆయన అన్నారు. ఓడరేవు పంచాయితీ సిద్ధార్ కాలనీలో నిలిచి పోయిన గృహా నిర్మాణాలను ప్రభుత్వ శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ప్రజలు కోరారని ఆయన చెప్పారు. గృహ నిర్మాణ శాఖ అధికారులను పరిశీలించి రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చా మన్నారు. చీరాలలో కొంతమంది గిరిజను లు స్మశాన స్థలములో నివాసాలు ఉంటు న్నారని వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు రావడం వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం పరిష్కారం అవుతాయని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో ఖాళీ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇంటిని స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూఅధికారి జి. గంగాధర్ గౌడ్ , జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాలతాసిల్దార్గోపికృష్ణ,వేటపాలెం తహసీల్దార్పార్వతిలు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుంది

## - ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు




ఒంగోలు,(ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 21 : విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా ప్రవేటు పాఠశాలలు కృషి ఎంతో అభినందనీయమని అయితే ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ ప్రభుత్వం తప్పనిసరిగా పరిష్కరిస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిలో ప్రవేట్ పాఠశాలలు కృషి ఎంతో అభినందనీయమని, అయితే గత ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలను ఎన్నో రకాలైనటువంటి ఇబ్బందులకు గురిచేసిందని వాటిని ఈ ప్రభుత్వం పరిష్కరించే దిశగా పయనిస్తుందని అన్నారు. దీనిలో భాగంగా ఒకప్పుడు స్కూలు గుర్తింపు కాలపరిమితి పది సంవత్సరాలు ఉంటే గత ప్రభుత్వం మూడు సంవత్సరాలు చేసి తర్వాత ఎనిమిది సంవత్సరాలు చేసింది. అయితే ఈ ప్రస్తుత విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ బాబు ఈ సమస్యను గుర్తించి పాఠశాలల ప్రవేటు పాఠశాలల గుర్తింపు కాల పరిమితి పది సంవత్సరాలకు పొడిగింపు ఇస్తాను అని అన్నారు అలానే ఈరోజు ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న విద్యుత్ టారీఫ్ సమస్య , ఫైర్ సర్టిఫికెట్ సమస్య, ఇటువంటి సమస్యలన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించే దిశగా ఉన్నతాధికారులతో మాట్లాడి వాటికి అనుకూలమైన చర్యలు చేపట్టడానికి కృషి చేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలను కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తుందని అంతేకాకుండా నిరుద్యోగులకు వరంగా మారిన డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఈ ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాల సమస్యలే కాకుండా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్యఅతిథి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు యొక్క ఆలోచన యొక్క అనుగుణంగా ఈ ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రథమ పీఠాన్ని వేసిందని దానిలో భాగంగా విద్యరంగానికి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి ఈ ప్రభుత్వం ముందుంటుందని తెలియజేశారు అన్నారు. అలాగే ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆర్కిట్స్ హై స్కూల్ కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్ ను ,జిల్లా కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన అపెక్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శివకోటిరెడ్డి ను అభినందించి, రానున్న కాలంలో విద్యారంగ కృషికి మీ వంతు సహకారాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షునిగా జి అజయ్ కుమార్, నూతన కార్యదర్శిగా అపెక్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కె. శివ కోటిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులు జి. అజయ్ కుమార్, నూతన కార్యదర్శి అపెక్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కె. శివ కోటిరెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు సుందర రామ్, రాష్ట్ర నాయకులు మాంటిసోరి ప్రకాష్, ఒంగోలు పట్టణ అధ్యక్షురాలు ఈ వి ఎస్ లక్ష్మి, ఐపిపి జాలి రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బొమ్మల శ్రీనివాసరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, శివప్రసాద్, విజేత రమణ వివిధ వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే పరిష్కారం ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

## -అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు,(ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 21 : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు, ఎస్ఈ కార్పోరేషన్ ఈడి యం. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాస్కర్, శ్రీనివాసరావు, ఎడి సర్వే ఎండి. అన్సారి లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన సమస్యలను సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిడిఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార తీరుపై ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా పరిష్కారం ఉండాలన్నారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కార ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ఆమె తెలిపారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

జంగారెడ్డిగూడెం మండలం చిన్నవారిగూడెంకు చెందిన గెల్లానాగ వినతిపత్రం అందిస్తూ తాడువాయి పంచాయితీలో ఉన్న 1.38 సెంట్లు భూమిని ఇతరులు ఆక్రమించారని సదరు సమస్య పరిష్కరించి తమకు పట్టాఇప్పించాలని కోరారు. దెందులూరుకు చెందిన బూరుగుపల్లి నాగేశ్వరరావు అర్జీనిస్తూ తను నివసిస్తున్న ఇల్లు ఇవ్వమని తన కుమారుడు బెదిరిస్తున్నాడని వారి నుండి రక్షణ కల్పించాలని కోరారు. ముసునూరు మండలం గోపవరంకు చెందిన కొయ్యూరి తిరుపతమ్మ అర్జీనిస్తూ గోపవరంలోని అసైన్డ్ భూమికి సంబంధించి సర్వేచేయించి ఇప్పించాలని కోరారు. నిడమర్రుకు చెందిన బత్తుల చంద్రమౌళి వినితిపత్రం నిస్తూ తమకు చెందిన 34 సెంట్లు భూమి వేరొకరిపేరుపై మ్యుటేషన్ చేసియున్నారని, సదరు విషయం పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరారు. భీమడోలుకు చెందిన నందవరపు సత్యవతి అర్జీనిస్తూ పెన్షన్ పొందుతూ తన భర్త మరణించారని ఆస్థానంలో తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం మండలం భోగోలుకు చెందిన నిమ్మగడ్డ శ్రీనివాసరావు అర్జీనిస్తూ తమ భూమిని ఆన్ లైన్లో ఎంట్రీ చేసేందుకు ధరఖాస్తు పెట్టియున్నానని సదరు అంశంపై పరిశీలించి ఆన్ లైన్ చేయించవలసిందిగా కోరారు. జంగారెడ్డిగూడెం కు చెందిన వీరవల్లి శంకరరావు వినితిపత్రం ఇస్తూ శారీరక దివ్యాంగుడైన తనకు మూడు చక్రాల బ్యాటరీ వాహనం కు బదులు స్కూటీ ని మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల జీవనోపాదులను మెరుగుపరచండి

## - అటవీ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించండి

## - జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, ఏప్రిల్ 21(ఆకాంక్ష న్యూస్):జిల్లాలోని 14 మండలాలలోని 45 నివాసిత గిరిజన ప్రాంతాల గిరిజనుల జీవనోపాదులపై దృష్టి సారించి అభివృద్ధి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాస్త్ర వేత్తలను సూచించారు. సోమవారం ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధన అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఎం జాన్సన్, ఏడిఆర్సి డిడి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అనాది కాలం నుండి గిరిజన తాండ ప్రాంతాలలో గిరిజనులు వారసత్వ సంపదగా అటవీ మార్గాన్ని ఎంచుకొని అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పుడిప్పుడే తమ జీవనసరళి మార్చుకొని సమాజంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో చేయూతనిచ్చి వారి జీవనోపాదులను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. తాను ఇప్పటివరకు జిల్లాలో 12 గూడెంలలో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు . జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి నన్నారి మొక్కల పెంపకం, నన్నారి తయారు చేసే యంత్రాలను ఆత్మకూరులో ఏర్పాటు చేసి తద్వారా గిరిజనులు అధిక ఆదాయం పొందడం జరిగిందన్నారు. ఇదే తరహాలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని చేపట్టినట్టయితే నాణ్యమైన తేనెతో పాటు తేనెటీగల వలన వచ్చేటువంటి వివిధ ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ చేసి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని సమూహంగా వన్ దన్ వికాస కేంద్రాల ద్వారా చేపట్టినట్లయితే భవిష్యత్తులో నంద్యాల జిల్లా నుంచి తయారుచసిన ఈ తేనెను రాష్ట్ర మొత్తం కూడా సరఫరా చేసేందుకు మంచి వనరులు ఉన్నాయన్నారు.

# పర్వతారోహకుడు సురేష్ బాబుకు ప్రోత్సహంగా ఆర్థిక సాయం అందచేత :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఏప్రిల్ 21:- నేపాల్ దేశంలో ఉన్న ప్రపంచంలోనే ఎత్తైన 7వ శిఖరం ధౌలగిరి శిఖరం అధిరోహించేందుకు భారతదేశంలోనే అతి చిన్న వయసు పర్వతారోహకుడైన సురేష్ బాబు అనే వ్యక్తికి ప్రోత్సాహంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు..జియోమైసూర్ కంపెనీ సిఎస్ఆర్ నిధుల కింద ఆర్థిక సాయం అందచేసిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సురేష్ బాబుకు లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా గోనెగండ్ల గ్రామ నివాసి అయిన 25 సంవత్సరాల వయస్సు ఉన్న సురేష్ బాబు చిన్న వయసులోనే ప్రపంచంలోని ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారని, ఇప్పటివరకు ఇతడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 25 శిఖరాలు అధిరోహించడమే కాకుండా అతి తక్కువ సమయంలోనే మనకున్న 7 ఖండాలలో 5 ఖండాలలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించి, తక్కువ సమయంలోనే ఎక్కువ పర్వతాలు అధిరోహించిన వ్యక్తిగా రికార్డ్ సృష్టించడం అభినందనీయమన్నారు..అతనిలో ఉన్న ప్రతిభను గురించి ప్రోత్సహించేందుకు ఆర్థిక సహాయం అందించిందిన జరిగిందని కలెక్టర్ తెలిపారు. పొల్యూషన్ కిషోర్ రెడ్డి, జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు

## - సంక్షేమం పేరుతో ఆర్థిక దివాళా
## - హెచ్చరికలను పట్టించుకోని పాలకులు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా... వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను అనుసరిస్తున్నారు. వాటిని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారు. ఇవి ఎత్తేస్తే ఎక్కడ తమ పీఠం కదిలిపోతుందో అన్న భయంలో పేదల జపం చేస్తున్నారు. దేశంలో మరో వందేళ వరకు పేదరికం ఉండాలని కోరుకుంటున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పకతప్పదు. ఉచిత పథకాలపై అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు చివాట్లు పెడుతున్నా మార్పు రావడం లేదు. కిలో రూపాయికే బియ్యం, వీటయితే సన్నబియ్యం. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, పుచిత పెన్షన్, ఉచితబీమా, ఉచితం పేరుతో మరెన్నో పథకాలు అమలవుతున్నాయి. ప్రజలు ఉచితాలకు అలవాటు పడి పనులకు వెళ్లడం లేదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజానాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ధి అని దేశాన్ని మభ్యపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది. జగన్ హయాంలో పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచడంతో ఇప్పుడు ఎపిలో వడ్డీలు కట్టలేక చస్తున్నారు. తెలంగాణలో కూడా దుబారాను అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా పంపిణీ చేశారు. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎపిలో అయితే ఇక అభివృద్ధి అన్నది ఏ మాత్రం కనిపించకుండా పోయింది. దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మాత్రం జరగడం లేదు. వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు అందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చవుతోందని ఎస్‌బీఐ గతంలో ఓ నివేదికలో పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం



కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణే కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఆ నివేదిక స్పష్టం చేసింది. జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొంటున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతున్నట్టు పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న గణాంకాల మధ్య తేడాల గురించి ప్రస్తావించింది. ఇలాంటి తేడాలు గతంలోనూ ఉండేవని అభిప్రాయపడింది. కేంద్రం నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం పలు రాష్ట్రాల పన్ను ఆదాయంలో ఐదో వంతు దాకా ఉంటోంది. దాంట్లో అధిక భాగం ఉచితాలకే ఖర్చువుతోంది.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, ఏప్రిల్ 21 : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మెట్పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ మహిళా సమాఖ్య ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ముత్యంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ వడగళ్ల పడుతాయి కాబట్టి తాటి పత్తర్లు అందుబాటులో తాగునీరు ఉండేలా చూడాలన్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిర్డీఓ పిడి రఘువరన్, ఎంపీడీవో, ఎమ్మార్వో శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, ఏప్రిల్ 21 : గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా



కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# అసలును పోలిన నకిలీ నోట్లు

## - అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది.

# ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పైనే బీజేపీ ఆశలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 21 : హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించుకుంది. బీఆర్ఎస్ పార్టీకి సంఖ్యా బలం లేదు కాబట్టి బీఆర్ఎస్ నుండి అభ్యర్థిని నిలబెట్టలేదని ఆ పార్టీ నేత కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ మద్దతివ్వదు... ఎవరూ కూడా 24వ తేదీన ఓటు వేయకూడదని ప్రకటించారు. పోటీలో ఉన్న ఎంఐఎం, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటే.. ఎవరికీ మద్దతు ఇవ్వం, ఎవరికీ ఓటు వెయ్యమని ప్రకటించారు. విప్‌ను ధిక్కరించి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఓటు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు దాదాపు ఏకపక్షంగానే జరగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో మొత్తం ఓట్లు 110 ఉన్నాయి. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 29 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు ఉన్నారు. 3 డివిజన్లు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి ఎంఐఎం పార్టీ బలం 49 ఓట్లు. 1 ఎంపీ, 7 ఎమ్మెల్యేలు, 1 ఎమ్మెల్సీ, 40 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలం 25 మాత్రమే. 3 రాజ్యసభ ఎంపీలు, 2 ఎమ్మెల్సీలు, 5 ఎమ్మెల్యేలు, 15 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి ఉన్నారు. బీజేపీ పార్టీ బలం 19 ఓట్లు. 1 ఎంపీ, 1 ఎమ్మెల్సీ, 19 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే ఈ పార్టీ అభ్యర్థిని నిలబెట్టింది. దీంతో పోటీ అనివార్యమయింది. కాంగ్రెస్ పార్టీ బలం 14 ఓట్లు మాత్రమే. 1 రాజ్యసభ ఎంపీ, 4 ఎమ్మె ల్సీలు, 2 ఎమ్మెల్యేలు, 7 కార్పొరేటర్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌కు సపోర్టు చేయాలని నిర్ణయించింది. ఎంఐఎం పార్టీ 49 ఓట్లతో బలంగా ఉండటం.. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుండడంతో ఎంఐఎం పార్టీ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తుంది. గెలవడానికి అవకాశం లేకపోయినప్పటికీ చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థిని నిలబెట్టింది. గెలిచే అవకాశం లేకపోతే ఎందుకు నిలబెడతామని ప్రశ్నిస్తున్నారు. సీరియస్ గానే ఆ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతర్గతంగా ఏమైనా ఆకర్ష్ ఆపరేషన్ చేశారో లేదో .. ఓటింగ్ రోజున తేలే అవకాశం ఉంది. ఎలాంటి ప్రయత్నాలు లేకపోతే మాత్రం.. మజ్లిస్ అభ్యర్థి సులువుగా గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. మామూలుగా అయితే బీజేపీ కన్నా మజ్లిస్ తో బీఆర్ఎస్ కు అనుబంధం ఎక్కువ. అయితే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మజ్లిస్ కాంగ్రెస్ పార్టీకి దగ్గర అయింది. అందుకే ఆ పార్టీకి ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు.

# భూ భారతి చట్టంలో సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి

## - జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం.మను చౌదరి

(ఆకాంక్ష న్యూస్)



సిద్దిపేట, ఏప్రిల్ 21 : భూ భారతి చట్టం లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం.మను చౌదరి పేర్కొన్నారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం.మను చౌదరి పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గతంలో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి ఏప్రిల్ 14న ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందని తెలిపారు. ఈ చట్టంలో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారన్నారు. సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతిలో కొత్త చట్టం తీసుకొచ్చారని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టంలో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై, ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారని వివరించారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లాలో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయని పేర్కొన్నారు. మనిషికి ఆధార్ భూమికి భూదార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు జిపీఆర్ఎస్ లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడంలో ఈ చట్టం భూదార్ కార్డ్ ఉపయోగ పడుతుందని తెలిపారు. దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉంది. భూ భారతి చట్టం లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని వ్యక్తిగత సమస్యలు ఉన్న యెడల ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వేస్తే నాతో పాటు అందరూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డీఓ సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ గణేష్ రామ్, తహసిల్దార్ ఉదయ శ్రీ, ఎంపీడీవో, మండల ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం
# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి

- గ్రామాలను సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలి
- మారకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది
- పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

(ఆకాంక్ష న్యూస్)



నిర్మల్ ఏప్రిల్ 21 : సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాము, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సోమవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ గ్రామాన్ని పోలీసు అధికారులు, గ్రామ పోలీసు అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని అన్నారు. ఏ.ఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను గ్రామాలను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. యువత మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగంను. రైటర్స్, సిసిటిఎన్ఎస్ రిసెప్షన్, సిడిఎస్‌లుకు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేసస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదంను %ూను% స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తంలో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియాలో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామాలలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు.

# ఆరోగ్యం



## వంట గదిలోని ఈ చిన్న పదార్థం తగిలితే.. మీ జుట్టు మొత్తం రాలిపోతుంది! ఏం చేయాలంటే

మనిషి అందానికి ప్రతీక జుట్టు. ఈ జుట్టు ఎంత మృదువుగా, అందంగా ఉంటుందో అంతే ప్రత్యేకంగా ఉంటుంది. అందుకే మహిళలు తమ జుట్టును చాలా పదిలంగా రక్షించుకుంటారు. చిన్న చిన్న కేర్ తీసుకుంటూ జుట్టును జాగ్రత్తగా చూసుకుంటూ ఉంటారు. తమ తమ కురులు అందంగా బలంగా ఉండేందుకు చక్కటి కండిషనర్లు, ఆయిల్స్, హెర్బల్ షాంపూలు ఇలా ఎన్నో రకాల చిట్కాలు పాటిస్తుంటారు. అయితే మన నిజ జీవితంలో మనం వినియోగించే కొన్ని పదార్థాలు జుట్టు రాలడానికి తీవ్రంగా ప్రభావితం చూపిస్తాయని చెబుతుంటారు. అవి జుట్టును బలహీనంగా చేయడంతో పాటు, జుట్టును బలహీనం చేస్తాయని చెబుతున్నారు. ఇంతకీ ఆ ఆహారపదార్థాలు ఏంటి? వాటి వల్ల జుట్టుకు ఎలాంటి సమస్యలు వస్తాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఉప్పు.. తక్కువగా వాడినా, ప్రభావం ఎక్కువగా?

కిచెన్‌లో మనం తరచుగా ఉపయోగించే పదార్థాల్లో ఉప్పు కూడా ఒకటి. ఈ ఉప్పు వంటకాల రుచిని పెంచే అవసరమైన పదార్థం. కానీ వంట సమయంలో చేతులకు అంటిన ఉప్పును శుభ్రం చేయకుండా జుట్టును తాకితే, అది జుట్టు మూలాలను బలహీనపరిచి రాలిపోవడానికి దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉప్పులోని సోడియం మరియు ఇతర మినరల్స్ తలపై ఎక్కువసేపు ఉండిపోతే, తడి లేదా చెమటతో కలిసి స్కాల్ప్‌ను డ్రై చేస్తుంది. స్కాల్ప్‌లో నూనె సంతులనం పోతుంది, దాంతో వెంట్రుకలు బలహీనపడతాయి. దీనివల్ల జుట్టు రాలిపోతుంది. అలాగే జుట్టు కుదురులు బలహీనమవుతాయి. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్‌కు కూడా దారి తీస్తుంది. తద్వారా జుట్టు రాలిపోవడం ప్రారంభమవుతుంది.

బీచ్ వాటర్ ప్రభావం కూడా అంతే! బీచ్ సముద్రపు నీటిలో ఉప్పు అధికంగా ఉండటం వల్ల బీచ్‌లకు వెళ్లిన వెంటనే లేదా అక్కడ నీటిలో స్నానం చేసిన తర్వాత జుట్టు డ్రై అయిపోవడం, బలహీనపడటం కనిపించవచ్చు. సముద్ర నీటిలోని సోడియం క్లోరైడ్ (ఉప్పు) తల నూనెను పూర్తిగా తొలగించి, జుట్టు పొడిబారిపోయేలా చేస్తుంది. బీచ్ నుంచి వచ్చిన వెంటనే జుట్టును తేమపరిచే షాంపూ మరియు కండీషనర్ వాడటం ఉత్తమం.

జుట్టు ఆరోగ్యానికి సహజ మార్గాలు ఉప్పు ప్రభావంతో పాటు, జీవితశైలి మార్పులు, ఒత్తిడి, అహార అలవాట్లు కూడా జుట్టు రాలే ప్రధాన కారణాలు. అయితే ఈ సమస్యకు సులభమైన, సహజమైన పరిష్కారాలు ఉన్నాయి..

## నోరూరించే పచ్చిమామిడికాయ పకోడీ..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి

మీరు ఇప్పటిదాకా అనేక రకాల పకోడీ వెరైటీలను టేస్ట్ చేసి ఉంటారు. అయితే సమ్మర్ లో దొరికే పచ్చిమామిడికాయతో తయారుచేసే పకోడీ ఎప్పుడైనా తిన్నారా? యమా టేస్టీగా ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు దీన్ని చాలా ఇష్టంగా తింటారు. సాయంత్రం సమయంలో స్నాక్ ఐటమ్ గా ఇది తినడానికి చాలా చాలా బాగుంటుంది. పచ్చిమామిడికాయతో పకోడీని ఇంట్లోనే ఈజీగా ఎలా తయారుచేయాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

మామిడికాయ పకోడీ తయారీకి కావలసిన పదార్థాలు -మామిడికాయ -మినపపిండి -మసాలా -తినే సోడా -ఉల్లిపాయ -కారం -ఉప్పు -కరివేపాకు -కొత్తిమీర.

మామిడికాయ పకోడీ తయారీ విధానం -మీరు ఇప్పటిదాకా అనేక రకాల పకోడీ వెరైటీలను టేస్ట్ చేసి ఉంటారు. -ముందుగా పచ్చిమామిడికాయ తీసుకొని దాని పొట్టు తీసేయాలి. -తర్వాత ఆ మామిడికాయను కుడుకలు గీరే దానితో మంచిగా పొరలు పొరలుగా గీరుకోవాలి. -ఇప్పుడు ఓ గిన్నెలో మినపపిండి వేసి తురుముకున్న మామిడికాయ అందులో వేసుకోవాలి. -మీకు కావాలనుకుంటే మినపపండికి బదులు శనెగపిండి కూడా వొడచ్చు. -తర్వాత అందులో తగినంత కారం,ఉప్పు, 1 చెంచా మసాలా,చిటికెడు తినే సోడా,చిన్నగా తరిగిన 2 ఉల్లిగడ్డల ముక్కలు,4-5 రెమ్మల కరివేపాకు, కొద్దిగా కాడలతో సహా కొత్తిమీర వేసి మొత్తం కలిసేలా బాగా కలుపుకోవాలి. -అందులో సరిపడా నీళ్లు పోసుకుంటూ కలుపుకొని పక్కనపెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చెయ్యాలి. ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో కలిపి పెట్టుకున్న పిండిని



చిన్న చిన్న ముద్దలుగా వేసుకోవాలి. -ఎర్రగా కాలిన తర్వాత వాటాని దించేయాలి. అంతే మామిడికాయ పకోడీ రెడీ. ప్రయోజనాలు పచ్చి మామిడికాయ పకోడీ రుచికరమైనది మాత్రమే కాకుండా కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అయితే ఇది డీప్ ఫ్రై చేసిన ఆహారం కాబట్టి దాని ప్రయోజనాలు మితంగానే ఉంటాయి. పచ్చి మామిడికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, శరీరంలో ఐరన్ శోషణకు ఉపయోగపడుతుంది. అలాగే పచ్చిమామిడికాయ కాలేయానికి రక్షణ కలిగిస్తుందని..కాలేయ పనితీరుని మెరుగుపరుస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. . అయితే పకోడీలను డీప్ ఫ్రై చేయడం వల్ల అవి ఎక్కువ నూనెను




గ్రహిస్తాయి.. ఇది వాటి కేలరీల మొత్తాన్ని, కొవ్వు శాతాన్ని పెంచుతుంది. కాబట్టి పచ్చి మామిడికాయ పకోడీలను ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. మితంగానే వీటిని తినడం ఉత్తమం.

## వేసవిలో పర్ఫెక్ట్ కూర ఇదే..



సొరకాయ కూర అంటే చాలా మందికి ఇష్టం ఉండకపోవచ్చు. ఇది రుచిగా ఉండదని, దీనిని తినలేమని చాలా మంది భావిస్తుంటారు. కానీ ఈ సొరకాయతో కూడా చాలా మంచి మంచి వంటకాలు కూడా వండుకోవచ్చు. ఆ వంటకాల్లో అత్యంత ఫేమస్, చాలా రుచిగా ఉండే వంటకం సొరకాయ పచ్చి కారం కూడా ఒకటి. ఒక సీక్రెట్ పదార్థంతో చేసిన ఈ వంట చాలా అద్భుతంగా ఉంటుంది. కానీ దీనిని చేసుకోవడం కూడా చాలా మందికి తెలియదు. అందుకే ఈ స్టోరీలో సొరకాయ పచ్చికారం ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఏ విధమైన పద్ధతిలో చేసుకుంటే రుచికరంగా ఉంటుందో వివరించాము. చదివి మీరు కూడా అలానే ప్రయత్నించండి.

సొరకాయ పచ్చికారం తయారీకి కావాల్సిన పదార్థాలు: సొరకాయ - 1 (చిన్న ముక్కలుగా కట్ చేయాలి) పచ్చిమిర్చి - 10 వెల్లుల్లి రెబ్బలు - 5 (పొట్టు తీసినవి) అల్లం ముక్క - 1 (చిన్నదిగా) పచ్చిశనగపప్పు - 1 టేబుల్ స్పూన్ మినపప్పు - 1 టేబుల్ స్పూన్ ఆవాలు -్వ టీ స్పూన్ జీలకర్ర -్వ టీ స్పూన్ కరివేపాకు - కొన్ని పసుపు -్వ టీ స్పూన్ ఉప్పు - రుచికి సరిపడా నూనె - 2 టేబుల్ స్పూన్లు పచ్చికొబ్బరి ముక్కలు -్ట కప్పు (తురుము కోసం)

సొరకాయ పచ్చికారం తయారీ విధానం: సొరకాయను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయండి. పక్కన పెట్టండి. ఇప్పుడు మిక్సీలో పచ్చిమిర్చి, వెల్లుల్లి, అల్లం కలిపి మెత్తగా గ్రైండ్ చేయండి. ఈ పేస్ట్ ఒక బౌల్‌లో పెట్టి పక్కన ఉంచండి.

ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేసి వేడయ్యాక శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర వేసి మోస్తరు మంటపై వేయించండి. తరువాత కరివేపాకు వేసి సువాసన వచ్చేలా ఫ్రై చేయండి. ఇప్పుడు పచ్చిమిర్చి పేస్ట్‌ను వేసి, 2 నిమిషాలు మెల్లగా కలిపుతూ ఉండాలి. ఆ తరువాత చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసిన సొరకాయ ముక్కలు వేసి, పసుపు, ఉప్పు జత చేయండి. నీరు వేయకుండానే మూత పెట్టి మధ్య మధ్యలో కలుపుతూ ఉడికించుకోవాలి. అవసరమైతే కాస్త నీరు (్వ కప్పు వరకు) పోయవచ్చు.

## రాయలసీమ స్పెషల్ రాగి సంగటి, నాటు కోడి పులుసు..

రాగి సంగటి తయారుచేసు కోడానికి కావలసిన పదార్థాలు -రాగి పిండి - 1 కప్పు -వండిన అన్నం - 1/2 కప్పు -నీరు - 2 కప్పులు -ఉప్పు - రుచికి తగినంత.



రాగి సంగటి తయారీ విధానం -రాగి సంగటి తయారీ కోసం ముందుగా ఒక మందపాటి గిన్నెలో నీరు పోసి బాగా మరిగించాలి. -నీరు మరుగుతున్నప్పుడు..ముందుగా వండిన అన్నం వేసి కొన్ని నిమిషాలు ఉడకనివ్వాలి. -అన్నం మెత్తగా ఉడికి నీటిలో కలిసిపోయేలా చూడాలి. -తర్వాత రాగి పిండిని కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా బాగా కలపాలి. పిండిని వేసేటప్పుడు ఒక చేత్తో కలుపుతూ ఉండాలి. -మంటను తగ్గించి మూత పెట్టి 5-7 నిమిషాలు ఉడకనివ్వాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి.. లేదంటే అడుగంటుతుంది. -సంగటి చిక్కగా తయారై పిండి బాగా ఉడికిన తర్వాత ఉప్పు వేసి కలపాలి. -స్టవ్ ఆఫ్ చేసి సంగటిని కొద్దిగా చల్లారనివ్వాలి. -చేతులకు కొద్దిగా నీరు రాసుకుని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. అంతే రాయలసీమ స్పెషల్ రాగి సంగటి రెడీ. -రాయలసీమ రాగి సంగటిని నెయ్యి, పప్పు, కూరలు లేదా మాంసాహార కూరలతో వేడి వేడిగా వడ్డించుకోవచ్చు. ముఖ్యంగా నాటుకోడి పులుసుతో ఈ సంగటి చాలా రుచిగా ఉంటుంది.

నాటు కోడి పులుసు తయారీకి కావలసిన పదార్థాలు -నాటు కోడి ముక్కలు - 500 గ్రాములు -ఉల్లిపాయలు - 2 -టొమాటోలు - 2 -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు -పసుపు - 1/2 టీ స్పూన్ -కారం - 2-3 టేబుల్ స్పూన్లు -ధనియాల పొడి - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర పొడి - 1 టీ స్పూన్ -గరం మసాలా - 1/2 టీ స్పూన్ -చింతపండు రసం - 1/2 కప్పు -నూనె - 3-4 టేబుల్ స్పూన్లు -ఉప్పు - రుచికి తగినంత -కొత్తిమీర - కొద్దిగా -కరివేపాకు - 2 రెమ్మలు -పచ్చిమిర్చి - 2-3.

నాటు కోడి పులుసు తయారీ విధానం -నాటు కోడి ముక్కలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. -తర్వాత ఒక మందపాటి గిన్నె లేదా కుక్కర్ లో ఆయిల్ వేడి చేయాలి. -ఆయిల్ వేడెక్కాక అందులో కరివేపాకు,పచ్చిమిర్చి వేసి వేయించాక తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాక తరిగిన టొమాటోలు వేసి మెత్తగా ఉడికే వరకు వేయించాలి. -తర్వాత అందులో పసుపు, కారం, ధనియాల పొడి,జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. కొద్దిగా నీరు వేసి మసాలాలు అడుగంటకుండా వేయించుకోవాలి. -ఇప్పుడు అందులో శుభ్రం చేసుకున్న కోడి ముక్కలు వేసి మసాలాలు బాగా పట్టేలా కలపాలి. రుచికి తగినంత ఉప్పు వేయాలి. మూత పెట్టి లేదా కుక్కర్ లో అయితే 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. కోడి ముక్కలు మెత్తగా ఉడకాలి. -కోడి ముక్కలు ఉడికిన తర్వాత, చింతపండు రసం పోసి బాగా కలపాలి. పులుసు కావలసిన చిక్కదనానికి వచ్చే వరకు మరిగించాలి. -చివరగా గరం మసాలా, తరిగిన కొత్తిమీర వేసి కలపాలి. అంతే నాటు కోడి పులుసు రెడీ. -స్టవ్ ఆఫ్ చేసి వేడి వేడిగా రాయలసీమ రాగి సంగటితో దీనిని తింటే అదరహో అంతే.

# సినిమా న్యూస్



## ట్రెండీ లుక్‌తో అనసూయ అరాచకం!



మొదట టెలివిజన్ రంగంలో గుర్తింపు అందుకుని ఆ తరువాత బిగ్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న నటి అనసూయ భరద్వాజ్. ఆమె టాలెంట్ అందం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. యాంకర్‌గా ఉన్నప్పుడు హ్యామర్‌తో ఆకట్టుకుంది. తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' లాంటి సినిమాలతో నటిగా ట్రాన్సిషన్ అద్భుతంగా చేసుకుంది. ముఖ్యంగా పుష్పలో 'దాక్షయణి' పాత్ర ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఇక లేటెస్ట్ గా అనసూయ చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బ్లాక్ టాప్, స్కై బ్లూ స్కర్ట్‌లో ఓ మోడ్రన్ లుక్‌తో మెరిసిపోతున్న అనసూయ స్టైలిష్ గా దర్శనమిచ్చింది. జస్ట్ క్లాసిక్ లుక్ అని చెప్పుకోవచ్చు. మెటాలిక్ ఫాబ్రిక్ టచ్, జిప్ డిజైన్ విత్ స్లీవ్‌లెస్ స్టైల్‌తో ఈ డ్రెస్సింగ్ మోడర్న్ యూత్‌కు తెగ నచ్చేసినట్లు లైక్స్ చూస్తేనే అర్థమవుతుంది. ఫోటోల్లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ మూడ్స్‌ను బాగా క్యాచ్ చేస్తూ కనిపించాయి. ఒక్కో పోజ్‌కి వేరే వేరే మూడ్‌ను చూపించగలిగిన అనసూయ ప్రొఫెషనల్ యాక్ట్రెస్‌గా ఎంత అభివృద్ధి చెందినదో స్పష్టంగా తెలుస్తోంది. ఆమె కళ్లలో కనిపిస్తున్న కాన్ఫిడెన్స్, కెమెరా ఫ్రెండ్లీ నేచర్ అన్నీ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తున్నాయి. ఈ ఫోటోలకు భారీ లైక్స్ వస్తుండగా, అభిమానులు కామెంట్స్‌లో "కిల్లర్ లుక్", "ఎటిట్యూడ్ క్వీన్", "బోల్డ్ అండ్ బ్యూటిఫుల్" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌కి ఫ్యాషన్ ట్రెండ్ చెప్పేలా అనసూయ ఈ ఫోటోషూట్‌లో నలుగురికీ ప్రేరణగా నిలుస్తోంది.

## హీరోయిన్‌ని బలవంతం చేసిన డైరెక్టర్!



అమీషా పటేల్ పరిచయం అవసరం లేదు. బద్రి, గదర్ ఏక్ ప్రేమ్ కథ, గదర్ 2 చిత్రాలతో బ్లాక్ బస్టర్లు అందుకున్న ఈ బ్యూటీకి ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ సినిమాల నుంచి పదవీ విరమణ చేయమని సలహా ఇచ్చారట. తాను నటించిన రెండు సినిమాలకే ఆయన ఈ సలహా ఇవ్వడంతో ఆశ్చర్యపోయానని తెలిపింది. కెరీర్ లో ఆరంభమే రెండు పీక్ హిట్స్ సాధించావు. ఇది లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్. ఇక సినిమాల్లో నటించాల్సిన అవసరం లేదని భన్సాలీ సూచించారట. అయితే సంజయ్ లీలా భన్సాలీ లాంటి కళాత్మక దర్శకుడితో, బాలీవుడ్ లో చాలామంది అగ్ర దర్శకనిర్మాతలతో తాను కలిసి పని చేయలేకపోవానికి కారణం తన మేనేజర్ తప్పిదాలు అని గుర్తు చేసుకుంది. మేనేజర్ పెద్ద దర్శకనిర్మాతలతో సత్సంబంధాలు కొనసాగించలేకపోవడం వల్లనే తాను కెరీర్ పరంగా గాడి తప్పానని అమీషా ఆవేదన చెందింది. అయితే లేటువయసు ఘాటు భామ 40 ప్లస్ లో ఇలా కలత చెందినా ఎలాంటి ప్రయోజనం లేదని గుర్తించడం లేదు ఎందుకనో. భన్సాలీ సరైన సలహానే ఇచ్చాడు. కానీ దానిని ఎందుకు పాటించలేదు? అని నిలదీస్తున్నారు నెటిజనులు. వయసు అయిపోయినా ఇంకా యువకథానాయికలతో పోటీపడాలనుకోవడం, కంటి కింద వలయాలు, క్యారీ బ్యాగులతో యువహీరోల సరసన నటించాలనుకోవడం సరికాదని సూచిస్తున్నారు. అమీషా పటేల్ నటించిన గదర్ 2 గ్రాండ్ సక్సెసైనా బాలీవుడ్ లో సరైన అవకాశాలు రావడం లేదు. దీంతో పొరుగు భాషలైన మరాఠా సహా ఇతర పరిశ్రమల్లో తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల సొంత బ్యానర్ పెట్టి సినిమాలు నిర్మించేందుకు ఈ బ్యూటీ సిద్ధమైంది.

## నాని సినిమాల్లో 'హిట్ 3' సరికొత్త రికార్డ్!





నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ హిట్: ది థర్డ్ కేస్-శైలేష్ కొలను రాఫిల్మ్‌గా హైవోల్టేజ్ యాక్షన్ కంటెంట్‌తో నాని సినిమాల్లోనే నెవర్ బిఫోర్ బ్లడ్ షేడ్‌తో తెరకెక్కించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్‌లతో సంచలనం సృష్టిస్తోంది. నాని నెవర్ బిఫోర్ అవతార్‌లో నటించిన ఈ మూవీపై వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టే సినిమా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మే 1న భారీ స్థాయిలో రిలీజ్‌కాబోతోంది. ఇటీవలే అడ్వాన్స్ బుకింగ్స్‌ని ఓపెన్ చేశారు. ఇప్పటికే యుఎస్‌లో బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. ఆడియన్స్, నాని ఫ్యాన్స్ టికెట్ బుకింగ్స్ విషయం పోటీపడుతుండటంతో అడ్వాన్స్ ప్రస్తుతం నెట్టింట ట్రెండ్ అవుతోంది. అడ్వాన్స్ టికెట్ సేల్స్ 75కె దాటడం నాని సినిమాల్లో సరికొత్త రికార్డుగా చెబుతున్నారు. సినిమా రిలీజ్‌కు పది రోజుల ముందు అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించడంతో హిట్ 3 సరికొత్త రికార్డ్‌ని క్రియేట్ చేయడం విశేషం. బుకింగ్స్ ప్రారంభించిన పది రోజుల ముందే నాని సినిమా ఈ ఫీట్‌ని సొంతం చేసుకోవడంతో హిట్ 3 ఓపెనింగ్స్ భారీగా ఉండే అవకాశ ఉందని ట్రేడ్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. అంతే కాకుండా నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా అడ్వాన్స్ బుకింగ్స్‌లో 75కె మార్కుని రీచ్ అయినా సినిమాగా హిట్ 3 టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఇదే తరహాలో ఫాస్టెస్ట్ 1 మిలియన్ డాలర్ ప్రీ సెల్స్ రికార్డుని హిట్ 3 సాధించడం ఖాయం అని ఫిల్మ్ వర్గాలు అంటున్నాయి. ఇదే నిజమైతే ఓవర్సీస్‌లో నాని కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్‌ని ఈ సినిమాతో రాబట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దసరాతో టైర్ టు హీరోల్లో బిగ్గెస్ట్ స్టార్‌గా నిలిచిన నాని హిట్ 3తో మరో రికార్డుని సాధించడం ఇక నల్లేరు మీద నడకే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ మూవీని ఓవర్సీస్ రైట్స్‌ని భారీ మొత్తానికి అమ్మేశారు. బ్రేక్ ఈవెన్‌ని సాధించాలంటే 2 మిలియన్ డాలర్‌ని సాధించాలి. హిట్ 3పై ఉన్న క్రేజ్ ప్రకారం నానికిది చాలా ఈజీగా కనిపిస్తోంది. మే 1న భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న ఈ సినిమా నాని కెరీర్‌లో తిరుగులేని రికార్డుల్ని క్రియేట్ చేయడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

## రోషన్ ను తక్కువ అంచనా వేయలేం



మామూలుగా ఎవరి వారసులైనా ఇండస్ట్రీలోకి వస్తుంటే చాలా హడావిడి చేస్తుంటారు. తమ పరిచయాలు మొత్తం వాడి తమ వారసుల కోసం మంచి డైరెక్టర్ ను సెట్ చేయడం దగ్గర నుంచి క్యాస్టింగ్, బ్యానర్ ఇలా ప్రతీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. కానీ సీనియర్ హీరో శ్రీకాంత్ మాత్రం తన కొడుకు రోషన్ విషయంలో అలాంటి ప్లాన్స్ ఏమీ చేయలేదు. రోషన్ మొదటి మూవీ అతను చాలా చిన్న వయసులో ఉన్నప్పుడే వచ్చింది. నిర్మలా కాన్వెంట్ పేరుతో రోషన్ చేసిన మొదటి సినిమాను అన్నపూర్ణ బ్యానర్‌లో అక్కినేని నాగార్జున నిర్మించాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవకపోయినప్పటికీ మంచి టాక్ తెచ్చుకుంది. అదే సినిమా ఈ రోజుల్లో వచ్చి ఉంటే మంచి సినిమా అవడంతో పాటూ కచ్చితంగా హిట్ గా కూడా నిలిచేది. ఇక రెండో సినిమాగా పెళ్లి సందడి సినిమాను రాఘవేంద్రరావు తో చేసి మంచి హిట్ అందుకున్నాడు రోషన్. ఆ సినిమాలో సాంగ్స్, శ్రీలీల డ్యాన్సులు, రోషన్ లుక్స్ పెళ్లిసందడిని మంచి సినిమాగా నిలిపాయి. ఆ సినిమా హిట్ అయినప్పటికీ రోషన్ నుంచి ఇప్పటివరకు వరకు మరో సినిమా వచ్చింది లేదు. సక్సెస్ అందుకున్నప్పటికీ రోషన్ నుంచి ఇంకా సినిమా రాకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అయితే రోషన్ ప్రస్తుతం మలయాళంలో ఒక సినిమా చేస్తున్నాడు. దాంతో పాటూ వైజయంతీ మూవీస్ లో మరో సినిమా చేస్తున్నాడు. ముప్పా అశోక్ నిర్మాతగా ఓ సినిమా డిస్కషన్స్ లో ఉన్నట్టు టాలీవుడ్ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. రీసెంట్ గా ఆయన నిర్మాతగా అర్జున్ సన్నాఫ్ వైజయంతీ సినిమా వచ్చింది. మొత్తానికి ఎలాంటి హడావిడి లేకుండా రోషన్ చాలా నెమ్మదిగా, సైలెంట్ గా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న దాన్ని బట్టి చూస్తే రోషన్ ను తక్కువ అంచనా వేయడానికి లేదనిపిస్తోంది.

## 'సౌత్ లో బొడ్డు జూమ్ చేసి మరీ..' రాజాసాబ్ బ్యూటీ షాకింగ్ కామెంట్స్



మాలీవుడ్ బ్యూటీ మాళవిక మోహనన్ గురించి అందరికీ తెలిసిందే. మాస్టర్ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన అమ్మడు.. ఆ తర్వాత వివిధ సినిమాల్లో యాక్ట్ చేసి తన నటనతో మెప్పించింది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు జోడీగా రాజాసాబ్ లో యాక్ట్ చేస్తున్న మాళవిక.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేసింది. హౌటర్ ఫ్లై ఇంటర్వ్యూలో అమ్మడు పాల్గొనగా, దక్షిణాది సినిమాల్లో నాభి వ్యామోహం ఎక్కువగా ఉంటుందనేది నిజమేనా అని హోస్ట్ అడిగారు. దీంతో అది నిజమే, సౌత్ సినిమాల్లో బొడ్డు చూపించడానికి ఎక్కువ ఇష్టపడతారని మాళవిక వ్యాఖ్యానించింది. "దక్షిణాది చిత్రాల్లో నాభి, నడుము అందాలపైనే ఎక్కువ ఫోకస్ పెడతారు. హీరోయిన్స్ విషయంలో.. నడుము, ఒంపులు ఎక్కువగా ఉన్న వారినే ఇష్టపడతారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/ 2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com